# గతి తప్పిన ఉత్తరం




రిక్షాలోంచి రివ్వున దిగి, సుడిగాలిలా నడిచి, రేకుల మీద రూపాయివంటి చినుకులు చేసే శబ్దానికి నాలు గంతలు వేస్తూ ఆ అయిదు మెట్లూ ఎక్కి, సుతారంగా ఉన్న చేతులు కందిపోతున్నా లెక్కచేయక తలుపులు దబాదబా బాదింది విశాల. తలుపు మీది బల్లి ఎగిరి అల్లంత దూరాన పడింది.

"వస్తున్నా, వస్తున్నా." శబ్దంతో పరిగెత్తి తలుపులు వళ్ళున తెరిచాడు శేఖరం.

ఎదుట ఉన్న ఆకారాన్ని పోల్చటంతోనే, "పెళ్ళి కూతురు వచ్చిందేవ్" అంటూ గట్టిగా అరిచాడు.

"ఎవర్రా, ఎవరూ? పెళ్ళికూతు రెవర్రా?" శాంతమ్మగారు ఆత్రంగా వచ్చారు లోపలినుండి.

"ఇంకెవరు? మా మామయ్య కూతురు." హాస్యంగా అన్నాడు.

విశాల ముక్కుపుటాలు ఎగరేసింది. పెదవి మునుపంటితో కొరికింది. కళ్ళనుండి రాబోతున్న వర్షపాతాన్ని తీక్ష్ణమైన చూపులతో నిలబెట్టింది. ఆ తీక్ష్ణమైన చూపులు శేఖరం మీదినుండి మరల్చకనే, "ఛీ, సిగ్గు లేకపోతే సరి" అని అసహ్యంగా చీదరించుకొంది విశాల, తెరిచి ఉంచిన తలుపులను రెండు చేతులతో పట్టుకొని వెనక్కి నెట్టి అలానే వాటికి చేరబడుతూ.

శేఖరం కళ్ళు లప్పగించాడు.

శాంతమ్మగారి నోటంట మాట రాలేదు.

చివరికి శాంతమ్మగారే సంబాళించుకొంది. విశాల దగ్గిరగా వచ్చి చెయ్యి పట్టుకొంది. "ఏమమ్మా? ఏమి అయింది? ఉత్తరం అయినా రాయకుండా ఇలా వచ్చావేం ఒక్క దానివీ?" అనునయంగా అడిగింది.

శాంతమ్మగారు వదలక పోవటంతో, పెనుగులాడి, "ఛీ, వదులత్తయ్యా, చెయ్యి వదులు అని" శాంతమ్మగారు వదలక పోవటంతో పెనుగులాడి నిస్సహాయంగా ఆవిణ్ణి కౌగలించుకొని వెక్కివెక్కి ఏడిచింది విశాల.

శేఖరానికి ఇదంతా అయోమయంగా ఉంది. ఏదో అనబోయాడు. శాంతమ్మగారు అతణ్ణి కళ్ళతోనే వారించారు. ఆ భాషలోనే ఇచ్చిన సందేశానికి కళ్ళలోనే జవాబిచ్చి తలుపు తీసి వీధిలోకి నడిచాడు మెల్లిగా.

"ఎందుకమ్మా, ఏమయిందని? పద, మొహం కడుక్కో. కాఫీ ఇస్తాను." మెల్లిగా నడిపిస్తూ ఇంటిలోనికి తీసుకొని వెళ్ళింది శాంతమ్మగారు.

మరుపు అనేది ఎలా సాధ్యం? అంటే లక్ష్యం లేకపోవడంవల్ల అని సమాధానం చెప్పుకొనవచ్చు. ఏకాగ్రమైన దృష్టి ఉన్న వారికి, ఉత్తమమైన ఆదర్శాలకు జీవితం అంకితం చేసుకొన్నవారికి ఈ మరుపు ఉంటుంది. మరి చాలా సామాన్యమైన మనుషులనూ ఇది వరిస్తుంది. మరుపు మంచిది కాకపోయినా ఫలితాలు మాత్రం ఎప్పుడూ చిత్రంగానే ఉంటాయి.

---

విశాల ముఖం కడుక్కునేలోపలే గదిలో మంచంవేసింది. ఈలోపలే రమణారావుగారి కోసంఉంచిన కాఫీ ఫ్లాస్కులో నుండి కప్పులో పోసి, సిద్ధంగా ఉంచింది. "దా అమ్మా, కాఫీ తాగు. ఆ గదిలో మంచం వేశాను. కొంచెం సేపు పడుకో. నేను కొంచెం ఆ పనీ, ఈ పనీ చేసుకుంటాను." విశాల ముఖంలోకి పరికించి చూసింది శాంతమ్మగారు. ఆమె మెదలకుండా కాఫీ తాగి అత్తయ్య వేపు చూసి గదిలోకి నడిచింది.

ఒక్క క్షణంలో జరిగిన సంఘటనలోనే అత్తయ్యను, బావను, మామయ్యను కడిగి వేయా లనుకుంది. కానీ, ఏ మహత్తర శక్తో తన లోకి లాగేసుకుని మూగదానిని చేసింది. తిరిగి ఆ ఆవేశం, శక్తి రావాలంటే ఒక్క క్షణం విశ్రాంతి తీసుకోవలసిందే. ఇప్పుడు నిజంగా తను కోరుకుంటున్నది కూడా కొంచెం సేపు ఏకాంతమే. ముఖంమీద పడుతున్న జుత్తు ఎగరేసుకుంటూ మంచంమీద నడుం వాల్చింది విశాల.

అత్తయ్య, బావ, మామయ్య ఇంత పయోముఖ విషకుంభాలని తను అనుకోలేదు. దగ్గర ఉన్నప్పుడు ఒక మాటా, దూరాన మరో మాటా! తను బాగా అర్థం చేసుకున్నా ననుకున్న మనుషుల మనస్తత్త్వాలే ఇలా మారితే ఇక ప్రపంచంలో ఎవరిని అర్థం చెసుకో గలుగుతుంది? ఎవరి మాట నమ్మడం? ఏ పని సాగుతుంది? ఇక నిజాయితీకి, ఇచ్చిన మాటకు విలువ ఉంటాయా?

'ఆ ఉత్తరం నాన్నగారి చేతులలోగాని, అమ్మ చేతులలోగాని పడలేదు. నయం! లేకపోతే అకస్మాత్తుగా సంభవిస్తున్న ఈ ఘోరాతి ఘోరానికి వాళ్ళ గుండెలు బద్దలు కావూ? ఇక ముందు పిల్ల గతేమిటని ఆలోచించి, ఆలోచించి మతులు పోగొట్టుకోరూ? అత్తమామలకు వయస్సు పెరిగిందే కాని, లేకపోతే తను వీళ్ళకేం అపకారం చేసింది? ఇంతవరకు తనను ఆప్యాయంగా, ఇంటి కోడలుగా చూసిన వాళ్ళ కిదేం బుద్ధి? "మీ సంబంధం చేసుకోము" అని ఎంత తేలికగా వ్రాయగలిగారు? అందుకే అమ్మా నాన్నలకు చెప్పా చెయ్యకుండా వీళ్ళ అహంకారం అణచాలని, బుద్ధి చెప్పాలని హఠాత్తుగా బయలుదేరి వచ్చేసింది. పోనీ, అత్తయ్య మామయ్యలకు మనస్సు విరిగిపోతే బావేం అయ్యాడు? అతని తెలివేది? తన చేతులు పట్టుకొని బావ అన్న మాటలు అతను మరిచి పోగలడా? తను మరిచి

---

## గుమ్మా ప్రసన్నకుమార్

---

పోతుందా?"

ఆ ఆలోచనలలోనే పాత సంఘటన మదిలో మెదిలింది విశాలకు.

"విస్సూ! విశాలా!" బాదగా అరిచాడు శేఖరం.

విశాల మాట్లాడలేదు. బావ పెంకితనానికి బుగ్గలు ఎరుపెక్కగా చిన్నగా నవ్వుకొంది. 'ఇంట్లో ఎప్పుడూ ఇంతే. ఎంతో బాధ పడుతున్నట్లు అరవడం, ఏమిటో అనుకొని తను వెళ్ళేసరికి...'

"అల్లరి" అని ఆ పార్కులో ఉన్న పూలమొక్కలతో చెప్పేసింది.

రెండోపిలుపుకి ఎదురుచూసింది. ఊహూఁ. రాలేదు!

'అబ్బ! కోపం ఒకటి ఈయన గారికి. ఎలా వేగుతానో' అనుకొంది ముద్దుగా.

ఆ కోపం పోగొట్టడం విశాలకు తెలుసు. చప్పుడు చెయ్యకుండా మెల్లిగా, అతి మెల్లిగా నడిచి, వెల్లకిలా పడుకున్న శేఖరం కనులను నిశ్శబ్దంగా మూసింది, ఆ పని చేసేముందు బావ వేయబోయే తరవాతి ఘట్టానికి చిక్కకుండా పారిపోవడానికి తగిన జాగ్రత్త తీసుకుంటూ. శేఖరం నుండి తను ఊహించిన చర్య లేకపోయేసరికి కొంచెం ఆశ్చర్యపోయి, తరవాత ఆందోళన చెందింది. గుండెలు గబాగబా కొట్టుకున్నాయి. అతని ముఖాన్ని పట్టుకొని అటూ ఇటూ ఊపింది "బావా" అంటూ. రెండు మూడుసార్లు అలా పిలిచి సమాధానం రాకపోయేసరికి పెద్ద కేక పెడుతూ కుప్పలా కూలిపోయింది శేఖరం పక్కనే.

తెలివి వచ్చేసరికి విశాల కెదురుగా అత్తయ్య, అమ్మ, నాన్న, మామయ్య నిలబడి ఉన్నారు ఆత్రంగా ఆమె వైపు చూస్తూ. శాంతమ్మగారు విశాల తల ప్రేమగా నిమిరింది. నవ్వుతూ అంది: "విశాల బంగారు తల్లి."

అంతలోనే జరిగిన సంఘటన జ్ఞాపకానికి వచ్చింది విశాలకు. "అత్తయ్యా! బావ ఏడీ?"

"ఏయ్, పిల్లా. ఇక్కడఉన్నా. సాయంత్రం డాక్టరు దగ్గరికి వెళ్ళి కళ్ళజోడొకటి ఇమ్మందాం. ఏం?" అంత నీరసంలోనూ మాట్లాడాడు శేఖరం తమాషాగా.

ఆ స్వరం వినిపించిన వేపు చూసి, దిగ్గున లేచి, బావ దగ్గరగా నడిచింది విశాల. శేఖరం మంచం మీద ఒక పక్కగా కూర్చుంటూ అతని చేతులు పట్టుకొని అడిగింది: "ఎందు కలా పడిపోయావ్, బావా? ఎలా ఉంది?" కళ్ళవెంట నీరు తిరిగింది విశాలకు.

"అమ్మా, నీ కోడలు చాలా పిరికిదమ్మా" అన్నాడు శేఖరం విశాల చేతులు నొక్కుతూ.

"లేదమ్మా. వాడి మాటలకేం గానీ, ఉండు, రెండు నిమిషాలలో కాఫీ తీసుకువస్తాను." శాంతమ్మగారు నిష్క్రమించారు. వెనకాలే నడిచారు రమణారావుగారు. తరవాత మిగిలిన జంట ఒకరి ముఖం ఒకరు చూసుకొని నిశ్శబ్దంగా నవ్వుతూ నిష్క్రమించారు.

"చూశావా? అప్పుడే ఎంత నీరసంగా అయిపోయావో? ఏమయింది. బావా?" జుత్తులోనికి అయిదు వేళ్ళూ పోనిచ్చి దువ్వింది, "అప్పుడు అలా పడిపోయావేం?"

చిలిపిగా చూశాడు శేఖరం. "చెప్పే ముందు నాకేమిస్తావ్?" నీరసంగా అందంగా నవ్వుతూ అన్నాడు.

"ఇంకేం కావాలి, బావా, నీకు." ఆ చిలిపితనం విశాలను ముగ్ధురాలిని చేస్తూంది.

"చెప్పనా?"

అలానే కూర్చుని ముందుకి వంగి రెండు చేతులలోనూ శేఖరం ముఖాన్ని ఇమిడ్చుకొంది విశాల. శేఖరం మత్తుగా కళ్ళు మూసుకున్నాడు. మెల్లిగా సుతారంగా అతని నుదురు ముద్దు పెట్టుకుంది విశాల. "ఇదేనా?" అంది నవ్వుతూ. "ఇంక చెప్పు, మరి."

"మరేమో, ఏమయిందంటే...నువ్వా పూల మొక్కల దగ్గర నిలబడ్డావా? నేను నీకు తెలియకుండా నీ ఫోటో మాంచి అందంగా తీద్దామని గుబుర్లోకి వెళ్ళాను. అంతే. ఏదో కరిచినట్లయింది. చూస్తే ఏమి లేదు. తరవాత కళ్ళు తిరుగుతున్న ట్లనిపించింది. అంతే. అంతవరకే తెలును. మరి, అమ్మాయిగారు నా పక్కనే పడిపోయారట. ఎందుకనో?"

శేఖరం చాతీమీద తలఆన్చి, కళ్ళనీళ్ళతో అంది విశాల: "నాకు భయం వేసింది, బావా!"

శేఖరం ఆమె రెండు చేతులూ పట్టుకొని, ఏకంచేసి, ఆ చేతుల మీద మెడ వాల్చి, తృప్తిగా కళ్ళుమూసుకుని, మందస్వరంతో, తాపీగా అన్నాడు: "దేవత ఆకాశం నుండి దిగివచ్చి, ఎప్పుడూ నా దగ్గరే, నా ఇంట్లోనే ఉండబోతుందని అనుకోలేదు, విస్సూ! ఈ చేతులు ముట్టుకుంటే ఏదో తృప్తి, నీ కళ్ళలోకి చూస్తుంటే ఏదో అనుభూతి, నువ్వు నా దగ్గరే ఉంటే ఏదో

> చరిత్ర అనేది రసవంతమైన ఒక గాథ; దానిని ఒక ఉదాహరణగా పరిగణించక పోతే.
>
> —గ్రోటె

ఆనందం! నువ్వు నా కోసమే పుట్టావు, విస్సూ!"

• • •

తన్మయత్వంలో కళ్ళు తెరిచింది విశాల. గదిని చీకట్లు అలుముకుంటున్నాయి. బయట వీథిలో బస్సుల, కార్ల రొద ఎక్కువయింది. విశాల లేచి కూర్చుంది.

'అత్తయ్యా, బావా కాబోలు మాట్లాడుకుంటున్నారు మెల్లిగా. ఏమిటో?' తలుపు దగ్గరగా వెళ్ళి, తలుపు సందుల్లోంచి చూచింది.

"ఏమమ్మా, ఏమయింది? అలా ఉందేం?" అడుగుతున్నాడు శేఖరం.

"టెలిగ్రామ్ ఇచ్చావా?"

"ఇచ్చానమ్మా, విశాల ఈ ఊరు వచ్చిందని. ఇంతకీ..."

"ఇంట్లో దెబ్బలాడిందో, ఏమో! లేవనీ, అంతా తెలుస్తుంది."

అత్తయ్య మాటలు వింటూనే విశాల క్షోభంతోనూ, ఆవేశంతోనూ ఊగిపోయింది. 'ఇంట్లో దెబ్బలాడి వచ్చిందిట తను! ఏమీ తెలియనట్లు, ఎరగనట్లు మాట్లాడడం వాళ్ళకే చెల్లింది. హుఁ' అనుకొంది.

కోపం కట్టలు తెంచుకోవటంలో తలుపులు భళ్ళున తెరిచి, రెండు మూడు అడుగులు వేసి, క్రూరలా బిగువుగా నిలబడి చింతనిప్పుల్లాంటి కళ్ళతో అంది: "అంతా తెలుస్తుందా? ఇంకేమిటి తెలియాలి? అవును.

ఇంకా ముందు ముందు తెలుస్తుంది. నా శవం మీ ఇంటి ముందు నుండి పోతుంటే గాని తెలియదు

అమ్మా నాన్నా నా కోసం మీ [illegible] ఏడ్చి పిచ్చివాళ్లయితేగాని తెలిసిరాదు. ఇష్టం వచ్చినట్లు మనుషులతో ఆడుకోడానికి మీ కెలా బుద్ధి పుట్టింది? ఎప్పుడు నేర్చుకున్నారు? ఏం? మొన్నటివరకు లేనిది ఇప్పుడు నాలో ఏం లోపం కనపడింది? నేనేం ఆట వస్తువు ననుకున్నారా?" సముద్ర తరంగాల్లా ఉప్పెనగా ఏడుపు వచ్చింది విశాలకు. ఏడుస్తూ అక్కడే కూలబడిపోయింది.

శాంతమ్మగారు, శేఖరం ఇద్దరూ ప్రేక్షకుల్లా అచేతనంగా నిలబడి పోయారు. ఒక్కక్షణం కిందటనే వచ్చి గుమ్మంలో కాలు పెట్టిన రమణారావుగారూ అలానే ఉండిపోయారు. కళ్లతోనే ప్రశ్నించారు శాంతమ్మ గారిని ఏమయిందని? ఒక్కక్షణం ఆయన ముఖంలోకి

"ఇంతవరకూ మెత్తగా ఊరుకున్నానని మితిమీరుతున్నావు. ఏమయిందని ఈ గొడవ?"

విశాల కళ్లలో నీరు నింపుకుంది.

శేఖరం తమాయించుకున్నాడు. "ఎందుకని, విస్సూ, ఇలా ఉన్నావ్? ఒంట్లో బాగుందా?" ఆమెను మెల్లిగా ఎత్తి తన బాహువుల్లో ఇరికించుకున్నాడు.

"చెప్పు, విస్సూ, ఎలా ఉంది ఒంట్లో?"

విశాల లతలా అంటుకునిపోయింది వచ్చే ఏడుపు దిగమింగుతూ.

ఒక్క నిమిషం గడిచిన తరవాత వణుకుతున్న స్వరంతో అంది విశాల: "నిజంగా తెలియదా?"

"తెలిస్తే ఇహనేం?" అసహనంగా అన్నాడు.

"అయితే ఆ ఉత్తరం మాటేమిటి?"

"ఏ ఉత్తరం?"

"అదే... నా హాండ్‌బాగ్‌లో ఉన్న ఉత్తరం."

అబ్బాయి శేఖరానికి ఇదివరకే పెళ్లి నిశ్చయమయింది. ఈ సంగతి మొదటే గమనించి మనవి చేయకపోవడం నా తప్పే. మీ అమ్మాయికి మరో సంబంధం చూసు కొనవలసింది.

చిత్తగించవలెను.

ఇట్లు,
రమణారావు."

రమణారావుగారు ఆశ్చర్యంగా తలఎత్తారు. "ఇది అమ్మాయి చేతుల్లోకి ఎలా వచ్చింది చెప్మా!" అంటూ.

ఆయనకూ అర్థమయింది!

"ఓహో" అన్నారు గాభరాగా. "మన దూరపు బంధువు వెంకట్రావుగారు లేరూ? ఆయనకి రాసిన ఉత్తరం ఈ కవర్లో పెట్టి, మీ అన్నకి ముహూర్తం తొందరగా పెట్టించమని రాసిన ఉత్తరం ఆ వెంకట్రావుగారికి రాసిన కవర్లో పెట్టి పోస్టుచేసి ఉంటాను



అయోమయంగా చూసి పెదవి విరిచింది శాంతమ్మ గారు. విశాలను ముట్టుకుంటే భగ్గుమనేటట్టుంది. శేఖరం ముందుకు రాబోయాడు. శాంతమ్మగారు శేఖరం చేయి పట్టుకుని ఆపి తనే విశాల దగ్గిరికి వెళ్లింది.

"అమ్మా, విశాలా!" పిలిచింది విశాలను తట్టుతూ.

"ఛీ. ముట్టుకోకత్తయ్యా. అమ్మాలేదు, బొమ్మా లేదు. ఎందుకు? అక్కరకు లేని అభిమానాలు." విదిలించుకుని దూరంగా జరిగింది.

శేఖరం ఇక ఆగలేకపోయాడు. ఒక్క ఉరుకులో వెళ్లి విశాలను పట్టుకున్నాడు. విశాల పెనుగులాడుతున్నకొద్దీ బలంగా తన బాహువుల్లో బంధించి, గది లోనికి తీసుకొనివెళ్లి మంచం మీద పడుకోబెట్టాడు. కదలకుండా పట్టుకుని విశాల కళ్లలోకి సూటిగా చూస్తూ కోపంగా అన్నాడు:

విశాలను వదిలిపెట్టి మంచం మీద ఉన్న బాగ్ తెరిచాడు. ఉత్తరం తీసి చదివాడు. నుదురు చిట్లించాడు. కనుబొమ లెగరేశాడు. మరుక్షణంలోనే అంతా అర్థమయింది. హృదయం తేలిక అవగా పెద్ద పెట్టున ఇల్లు అదిరిపోయేట్లు నవ్వాడు.

అంతవరకూ గది బయటే బొమ్మలా నిలబడి పోయిన శాంతమ్మగారూ, రమణారావుగారూ పరుగు నడకతో శేఖరం దగ్గిరికి వచ్చారు.

జరుగుతున్న తతంగం అర్థం కాకపోవడంతో విసుగువచ్చి కొడుకును కేకవేశారు రమణారావుగారు.

"ఈ ఏడ్పు లేమిటి? నీ నవ్వు లేమిటి?"

"ఇదంతా మీ ప్రతాపమే, నాన్నా!" ఉత్తరం నాన్న గారి చేతిలో ఉంచాడు. శాంతమ్మగారు భర్తపక్కకు వచ్చి చదువుకుంది.

"శ్రీ బావగారికి,

ఉభయకుశలోపరి. మీ ఉత్తరం అందింది. మా

కంగారులో."

శాంతమ్మగారు నవ్వు ఆపుకోలేకపోయారు.

విశాల ఒక్క పరుగులో వెళ్లి అత్తయ్యను కౌగిలించుకొంది ఆనందంతోనూ, సిగ్గుతోనూ తలమునక లవుతూ.

శాంతమ్మగారు ఆప్యాయంగా ఆమెను తనలో ఇమిడ్చికొన్నారు.

శేఖరం శాంతమ్మగారి వెనకగా నిలిచి విశాల చెవి పట్టుకుని కీ ఇస్తూ అన్నాడు: "నాన్నా! ఆ వెంకట్రావు గారు మీరు రాసిన ఉత్తరం చూసుకొని ముహూర్తం పెట్టించేసి, బంధువులతో తరలి రమ్మని ఉత్తరం రాస్తే ఇక మనం వెళ్లవలసిందేనన్నమాట."

"ఔనుకదూ! మరిచేపోయాను. 'పొరపాటు జరిగి పోయింది. క్షమించండి' అంటూ అన్ని సంగతులూ రాసి పోస్టు చేసేస్తాను." తొందరగా నడిచారు రమణారావు గారు. ★